# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం.**

"ఏంటి? ఒక్కసారిగా ఇన్ని మతాబాలు తెచ్చారు?'' అంటూ భర్త చేతిలోని సంచి అందుకొంది రాజేశ్వరి.

"మనింటిముందే దీపావళి వెలుగంతా నిండిపోవాలని'' అన్నాడు మురళీధరం నవ్వుతూ.


"పిల్లలింకా రాలేదా? సందడే లేదు?'' అన్నాడు వాళ్లొచ్చిన అలికిడి లేకపోవడంతో.

"వస్తారు లెండి. అబ్బాయి శేఖర్- కోడలూ అలా హాస్పిటల్ వరకూ వెళ్ళొస్తామన్నారు. ఏంటో పెళ్ళయి ఐదేళ్ళవుతున్నా- ఇంకా పిల్లాపాపా లేరు. కడుపునిండా గంపెడు సంతానాన్ని కనాలనుకొంటే ఆదేంటో ఆ భగవంతుడు నాకు ముగ్గుర్నే ప్రసాదించాడు. అందులో బాబు పుట్టగానేపోతే మిగిలిన ఇద్దరినీ కళ్ళలో వత్తులేసుకొని అపురూపంగా పెంచుకొన్నాం. వీళ్ళ ద్వారానైనా మన కుటుంబం ఎంతో విస్తరిస్తుందనుకొంటే అమ్మాయేమో ఇద్దరు పిల్లలతోనే ఆపరేషన్ చేయించుకొంది. వాళ్ళత్తగారికీ అల్లుడొక్కడే సంతానం. పండుగంటే చాలు అందరిళ్ళూ చుట్టాలతో బంధువులతో కళకళలాడ్తుంది. మనిల్లు మాత్రం ఎప్పుడూ బోసిగానే ఉంటుంది. ఉద్యోగం పేరిట ఉన్న ఒక్క కొడుకూ దూరం. అమ్మాయేమో 'మేం వచ్చేస్తే- అత్తామామల్ని చూసేవాళ్ళు లేరు'- అంటూ ఏదో సంవత్సరంలో ఏ ఒక్క పండక్కో వస్తోంది.'' అంది బాధగా రాజేశ్వరి భర్త కూర్చున్న పడకుర్చీ పక్కన చతికిలబడుతూ.

మురళీధరం ఏమీ మాట్లాడలేదు.

"అవునమ్మా! అందరికీ తాతయ్యలూ- నాన్నమ్మ- అమ్మమ్మా- పెదనాన్నలు చిన్నాన్నలు, అత్తలూ- మావయ్యలూ- ఇందరుంటారు కదా- మనకెవరూ లేరేంటి? హాలీడేస్ వస్తే చాలు మా ఫ్రెండ్స్ వాళ్ళ చుట్టాలదగ్గరికి వెడతారు. మనమే ఎక్కడికీ వెళ్ళం.'' అనేవాళ్ళు పిల్లలు కూడా. ఎదురింటికీ- పక్కింటికీ వచ్చే చుట్టపక్కాల్ని చూస్తూ.

"ఎవరూ లేకపోతేనేం? మీకు మేము- మాకు మీరు- ఈ సెలవులకి ఊటీ వెడదాం. సరేనా అంటూ వాళ్ళని ఎన్నెన్నో ఊళ్ళకి తిప్పినా- అక్కడా గుంపులు గుంపులుగా వచ్చే ఫామిలీస్‌ను చూస్తూ- "అలా బోల్డంత మంది కలిసి వెడితే ఆ థ్రిల్లే వేరు'' అనేవాళ్ళు. అలాంటప్పుడు మురళీధరం మనస్సు కలుక్కుమనేది.



## మానవతా పరిమళం

**వాలి హిరణ్మయీదేవి**

ఎప్పుడు తనవారి గురించి అడిగినా బాధగా- గంభీరంగా మారిపోయే భర్తను వివరాలు అడగలేక ఆ ప్రస్తావనకు దాదాపు ఫుల్‌స్టాప్ పెట్టేసింది రాజేశ్వరి.

## పనిభారం

''ఏంటంత డల్‌గా ఉన్నావ్?'' మిత్రుడ్ని అడిగాడు సలహాల్రావ్.

''పనిభారంవల్ల'' చెప్పాడు భజగోవిందం.

''ఇష్టంతో చేసే ఏ పనీ కష్టంగా అనిపించదు. నువ్వు చేసే పనిమీద ఇష్టం పెంచుకో. సమస్య ఉండదు'' సలహా ఇచ్చాడు సలహాల్రావ్.

''ఏడ్చినట్టే ఉంది. అంట్లు తోమడం, ఇల్లు ఊడ్చడం, బట్టలు ఉతకడం ఇలాంటి పన్లమీద ఎవరైనా ఇష్టాన్ని పెంచుకోగలుగుతారా?'' కస్సుమన్నాడు భార్యా బాధితుడైన భజగోవిందం.

## డౌటు

వేషం కోసం ఓ నిర్మాతని కలిసాడు శంకర్రావ్.

''ఈ సిన్మాలో నీకు తగిన వేషమేదీ లేదోయ్. నా తరువాతి పిక్చర్‌లో తప్పకుండా ఇస్తాలే'' అన్నాడా నిర్మాత.

దానికి శంకర్రావ్ ఇలా అన్నాడు.

''ఇస్తే ఈ సినిమాలోనే ఇవ్వండి. ఇది రిలీజయ్యాక ఇంకో సినిమా తీయగలిగే స్థితిలో మీరుంటారని గ్యారంటీ ఏమిటి?''

## హేండ్

''నువ్వు ప్రేమించిన ప్రతి అమ్మాయీ చివరికి నీకు హేండిచ్చి పోతోందా? అదెలా?'' అప్పారావుని అడిగాడు ఆనందరావ్.


''తను కోరినంత కట్నం ఇస్తే తప్ప మా నాన్న మన పెళ్లికి ఒప్పుకోడు డాళింగ్ అని నేను నిజం చెప్పిన ప్రతి ప్రేయసీ హేండిచ్చి పోతోందిరా'' వాపోయాడు అప్పారావు.

## పొడవాటి...

''ఇంతకుముందు నీ నోట్లో థర్మామీటర్ పెట్టి వెళ్లాను. ఏదయ్యా అది?'' అడిగింది నర్స్ పేషెంట్‌ని.

''అయితే అది పొడవాటి గొట్టాం బిళ్ళ కాదా?'' ఎదురు ప్రశ్న వేసాడు పల్లెటూరి పేషెంటు.

-సుజీవన (వారాశిగూడ)




అనాథ శరణాలయంలో ఏ ఒక్కరి ఆదరణకు నోచుకోక పెరిగిన గడ్డిపూవులాంటి ఆమెను ఏరికోరి పెళ్ళాడాడు మురళీధరం- అందుకే ఆమెకూ బంధుత్వాల పట్ల ఆసక్తి- మురళీధరం హోదాకి, ఎంతో మంచి-సంపన్న కుటుంబాల నుండి ఎన్నో సంబంధాలొచ్చినా- అనాథనైన తనని అతడు పెళ్ళాడటం కేవలం తన పూర్వజన్మ సుకృతం వల్లే సాధ్యపడిందని రాజేశ్వరి నమ్మకం.

అందుకే మురళీధరం పట్ల ఆమెకు భక్తి, గౌరవాలు- కృతజ్ఞతాభిమానాలు మెండు. అతడి మనసుకి కష్టం కల్గించే పనీ- మాటా రాకుండా జాగ్రత్తపడుతుంది. కంటికి రెప్పకన్నా- ఎక్కువగా కనిపెట్టుకొని ఉంటుంది. ఆమెకు- అతనిలో నచ్చే మరోగుణం- ఏనాడూ ఎట్టి పరిస్థితులలోనూ అతను 'కోపం' తెచ్చుకోకపోవడం. అది కేవలం ఋషులకు మాత్రమే సాధ్యం అని విన్న రాజేశ్వరి భర్తని 'కలికాలపు ఋషి పుంగవుడని' మురిపెంగా పిల్చుకొంటూ ఉంటుంది కూడా.

"ఏంటి రాజేశ్వరీ! మంచినీళ్ళయినా అందివ్వకుండా దీర్ఘాలోచనలో మునిగావ్" అన్నాడు మురళీధరం ఆమె భుజం మీద చిన్నగా నొక్కుతూ. ఆ మాటలతో ఈలోకంలోకి వచ్చిన రాజేశ్వరి- వంటింట్లోకి దారితీసింది.

★ ★ ★

కొడుకూ కోడలూ, కూతురు అల్లుడూ, మనవడు- తాను తెచ్చిన కొత్తబట్టలు వేసుకొని కాళ్ళకు దండం పెడుతూంటే మురళీధరం కళ్ళు చెమర్చాయి. కూతుర్లాంటి కోడలూ- కొడుకులాంటి అల్లుడూ దొరకడం తన పూర్వజన్మ సుకృతం అనుకొంటూ.

"ఏమోయ్- నేను తెచ్చిన చీరె నచ్చలేదా? కట్టుకోలేదేం" అనడిగాడు భార్యవంక చూస్తూ.

"నాకైతే ఆ చీర బాగా నచ్చింది. మీరూ కొత్తబట్టలు వేసుకొంటే నేనూ ఆ చీర కట్టుకొందామని చూస్తున్నాను." అంది రాజేశ్వరి భర్తకు మాత్రమే విన్పించేటట్లు.

"అయితే ఆగు" అంటూ నీలంరంగు చొక్కా తెల్లటి ధోవతీ ధరించి వచ్చారాయన- ఆ కలర్ అతనికెంతో నప్పింది. "మావగారూ! స్మార్ట్‌గా ఉన్నారు" అంటూ కాంప్లిమెంటిచ్చాడు అల్లుడు కరుణాకరం.

"నిజం- చాలా బావున్నారు" మనస్ఫూర్తిగా అంది కోడలు. ఈలోగా చీర కట్టుకొచ్చింది రాజేశ్వరి. నెమలికంఠం రంగున్న ఆ చీర పసిమిఛాయ వంటిపై కొత్త కాంతులీనుతూంటే ప్రశంసగా చూశాడు మురళీధరం ఆమెవంక.

"అత్తగారయితే అమ్మవారిలా కన్పిస్తున్నారని" అల్లుడు- "ఎంత బావుందో అమ్మమ్మ" అంటూ మనవడూ అంటూంటే ... మొగ్గే అయింది రాజేశ్వరి.

కొడుక్కూ- అల్లుడికి బ్రాస్‌లెట్స్- ... మువ్వల పట్టీలు, మనవడికి చిన్న సైకిల్ ... చేశారు మురళీధరం దంపతులు.

"నాన్నా! నీకోసం ఒకటి తెచ్చాను" అం... 'సెంట్' బాటిల్‌తీసి గబగబా తండ్రి చొక్కా... రించింది.

ఒక్కసారిగా గుభాళించిన పరిమళానికి ... నికి తల గిర్రున తిరిగింది. ఒక్కసారిగా ... గినట్లు 'ఛీ' అంటూ ఆమె చేతిలోని ... ఒక్క విసురున బైటకు గిరాటు వేశాడు. ... ఎర్రబడి- శరీరమంతా ఆగ్రహంతో ఊగిపో... పెద్ద పెద్ద అంగలతో తన గదిలోకి వెళ్ళి ... వేసేసుకొన్నాడు. అందరూ త్రాన్నపడిపోయా... శ్వరికైతే కరచరణాలాడలేదు.

తండ్రికంతటి కోపం ఎందుకొచ్చిందో ... కాలేదు. తొలిసారిగా 'ఛీత్కారాన్ని' చూసి... కళ్ళు చెలమలే అయ్యాయి. ధర్మరాజు లాంటి ... గారికంత ఆగ్రహం రావడం అల్లుడికీ విస్మ... కల్గించింది.

క్షణం క్రితం నవ్వులతో విరిసిన ఆ ఇల్లు ఒక్క... చిన్నబోయింది. సుమకింక క్షణం ఉండబుద్ధి... "మనం వెళ్ళిపోదాం" అంటూ పట్టుబట్టింది ... కన్నీళ్ళని చూడలేని కరుణాకరం వెంటనే ప్రయా... య్యాడు.

ఆ రాత్రంతా బయటకు రానేలేదు మురళీధ...

ఏడుస్తూ దిగాలుగా ఉన్న తల్లిని ... "అమ్మా! నిన్నిలా వదిలి వెళ్ళడం బాధ క... వెళ్ళక తప్పని పరిస్థితి. ఇవాళ కదిలితేనే ... ఆఫీస్‌లో ఉండగలను" అంటూ కొడుకూ-కో... ప్రయాణమవుతూంటే కళ్ళప్పజెప్పి ఉండిపో...

వాళ్ళు వెళ్ళాక, ఇల్లంతా బావురుమంటూం... శ్వరికి ఒక్కపెట్టున ముంచుకొచ్చింది దుఃఖం. ... అనేది నలభైఏళ్ళ క్రితమే మరిచిపోయిన ... వెక్కి వెక్కి ఏడుస్తూంటే మనసాగక ఇవతలికి ... మురళీధరం.

"ఊరుకో! రాజేశ్వరి! ఏంటో- ఎంతో మూర్ఖం... ర్తించాను. అందరి మనసులనూ కష్టపెట్టాను. ... ద్దరి ఇళ్ళకూ వెళ్ళి అనునయించి వద్దాం. ... న్నింకా జయించలేకపోయాను. నేను ... యోగా- ధ్యానం- అన్నిటి ప్రభావం నా నుం... మాయమయిందో" అన్నాడు విచారంగా.

దుఃఖం నుండి తేరుకొన్న తర్వాత అడిగింది ... రాజేశ్వరి- "ఏమండీ- తెలీక మేమేదైనా బా... చామా. ఎందుకలా- ఒక్కసారిగా ఆవేశపడ్డా...

ఇక దాంతో తనలో ఎంతోకాలంగా దాచుకొ... గతం గురించి చెప్పసాగాడు మురళీధరం.

★ ★ ★

"మా అమ్మ దీపావళికి మా అందరికీ రెండే... బట్టలు కుట్టించింది తెలుసా" గొప్పగా ... మురళి. ఒక్క జతా లేని గోపీ ఆ మాటలకు ... ఇవ్వలేదు గానీ వాళ్ళమ్మ ఒక్కసారిగా ...

వచ్చి "మీ అమ్మలా మాకెక్కడ కుదుర్తుంది. ఏ బట్టల ఖాతావాడినో బుట్టలో పెట్టే తెలివితేటలు మాకెక్కడివి" అంది దీర్ఘాలు తీస్తూ.

"మరే! అది అందరికీ చేతనయ్యే విద్యా! ఏంటి?" అంది పక్కింటి కామాక్షి పుల్లవిరుపుగా.

"ఈమధ్య ఇంకో నల్గురి రాకపోకలు మొదలయ్యాయ్- గమనించావా వదినా" అంది మరో పనిలేని ఇల్లాలు.

"ఆవిడకి రెండు చేతులా సంపాదనే" అంది అక్కసుగా గోపి తల్లి.

"ఆ- అలాంటి నీతిమాలిన సంపాదన మనకెందుకులే" అంది కామాక్షి- మురళి వంక ఏవగింపుగా చూస్తూ.

తన తల్లిని గురించి ఎప్పుడూ ఇలాంటి మాటలే విన్పిస్తాయ్ మురళికెప్పుడు. తండ్రి చనిపోయినా తమకింత లోటులేకుండా తల్లి తమకన్నీ అమర్చడం అతనికెంతో బావుంటుంది. తల్లిని అందరూ మెచ్చుకోవాలన్న తపనతో ఏదైనా చెప్పబోవడం- ఇలాంటి మాటలు వినాల్సిరావడం పరిపాటయింది. ఆ మాటల వెనుక ఉన్న అర్థాలని ఆ పసి మనసు వెదుకుతోందిప్పుడు.

రాత్రిళ్ళు తల్లికోసం ఎవరో ఒకరు రావడం- ఉదయం గదిలో జీడిపప్పు పకోడీలో- మిరపకాయ బజ్జీలో మిగలడం.. వాటికోసం తనూ తమ్ముళ్ళూ- చెల్లెళ్ళూ దెబ్బలాడుకోడం అప్పుడు సరదాగా అన్పించినా- ఇప్పుడిప్పుడేంటోలా అన్పించసాగాయ్.

వాళ్ళమ్మ గదిలో అదోరకం 'వాసన' ఉండేది. పొద్దున మందువాసనతో- నిద్రకళ్ళతో కన్పించే తల్లి- సాయంత్రం అయ్యేసరికల్లా 'సెంట్' వాసనతో ఘుమ ఘుమ లాడుతూండేది. ఆ సెంట్ ఆమె ఏ గదిలో ఉన్నా- ఎక్కడున్నా తెలిజేప్పేది. అంతమంచి పరిమళం- పొద్దుటికల్లా ఎలా మాయమయ్యేదో ఆ పసివాడికర్థమయ్యేది కాదు.

మురళీ వాళ్ళు ఎదిగాక, వాళ్ళింటికి అలాంటివారి రాకపోకలు తగ్గి- మురళీ తల్లే బైటకు వెళ్ళడం మొదలయింది. కార్లోనో- ఆటోలోనో ఏ తెల్లవారుఝామునో- జోగుతూ నలిగిన మల్లెచెండులా తల్లి అలసి వచ్చి పడుకోడం- మురళి కంటబడేది. వయసు వస్తున్న కొద్దీ తల్లి చేస్తున్న వృత్తేంటో అవగతం కాసాగింది. అది అతనికెంతో కంటకప్రాయం కాసాగింది.

తను ఎలాంటి అన్నం తింటున్నాడో- ఏ డబ్బుతో బట్టలు కడుతున్నాడో అర్థమయ్యేసరికి ఇంటర్మీడియట్ చదువు పూర్తయింది. అంతే- ఇక క్షణం ఆ ఇంట్లో ఉండలేక రెక్కలొచ్చిన పక్షిలా ఆ గూడు వదిలేశాడు. అక్కడక్కడ పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేసుకొంటూ- ట్యూషన్లు చెబుతూ డిగ్రీ కంప్లీట్ చేశాడు. ఆ తర్వాత క్లర్క్‌గా జాబ్ చేస్తూనే- ఎం.బి.ఎ. కంప్లీట్ చేసి సేల్స్ ఆఫీసర్‌గా మారాడు- ఆ తర్వాత వెనుదిరిగి చూసే సమస్యే లేకుండా అభివృద్ధిపథం వైపు దూసుకుపోసాగాడు.

తమ్ముళ్ళిద్దరికి చదువబ్బక బ్రోకర్స్‌గా మారారని, బాగానే సంపాదిస్తున్నారని- చెల్లెళ్ళు ఎవరో మోతుబర్ల ప్రాపకంలోకి వెళ్ళారని అప్పుడప్పుడు వార్తలందేవి- దాంతో వారిని తన స్మృతిపథంలో నుండి పూర్తిగా చెరిపేశాడు- ప్రయాణాల్లో- ఒకట్రెండుసార్లు తమ్ముళ్ళు- ఎదురుపడి పలకరించినా మొహం తిప్పుకొని వచ్చేశాడు. తల్లి అవసానదశలో ఉందని- తనని చూడాలని కలవరిస్తోందని కబురు వచ్చినా చెవినపెట్టలేదు.

ఆ చేదు జ్ఞాపకాలకి సమాధి కట్టేసి- ఎవరూలేని అనాథ అయిన రాజేశ్వరిని పెళ్ళి చేసుకొని కొత్తజీవితం ప్రారంభించాడు.

అయితే సుమ తెచ్చిన 'సెంట్' పరిమళం, తల్లినీ- గతాన్ని గుర్తుచేయడంతో- పిచ్చివాడయ్యాడు. గతం ఒక్కసారిగా చేసిన వికృత నాట్యానికి తట్టుకోలేకపోయాడు.


★ ★ ★

"రాజీ! కొడుకులు ఎలాంటివాళ్ళయినా తల్లి క్షమిస్తుంది. కానీ పిల్లలు అలాకాదు. అందుకు నేనే బలమైన నిదర్శనం. నన్ను చివరిసారిగా చూడాలనుకొన్న నా తల్లి కోరికను తీర్చలేదు నేను. అది గుర్తొచ్చినప్పుడల్లా గుండె పిండేసినట్టువుతూ ఉంటుంది. నా సహాయం అందుకొన్న వారు "ఏ తల్లి కన్నబిడ్డలో- పచ్చగా వర్ధిల్లు- తల్లి మంచిదయితేనే కొడుకులు ఇలా పరోపకారులవుతారంటూ" దీవిస్తూంటే, మాకోసం 'కొవ్వొత్తి'లా కరిగిపోయిన అమ్మ గుర్తొచ్చి మనసంతా నీరవుతుంది. ఆమె కష్టాలని గుర్తించి సాయం చేయక పోగా, ఆమె ఖర్మానికి ఆమెని వదిలేసి రావడం గుర్తొచ్చినప్పుడల్లా బాధ నా నరనరాల్ని మెలిదిప్పుతోంది రాజీ" అంటూ బావురుమంటోన్న అతడిని పసిపిల్లాడ్ని ఒళ్ళోకి తీసుకున్నట్లు- ఒళ్ళోకి తీసుకొని, లాలిస్తూ "జరిగిందేదో జరిగిపోయింది. లోకంలో ఎందరో తమ పిల్లల ప్రేమకు నోచుకోక విలవిలలాడుతున్నారు. అలాంటివారికి చేతనైన సాయం చేస్తే మీ బాధ కొంత తగ్గుతుంది. మనం ఇక నుండి ప్రతి వారం, 'హోం ఫర్ ది ఏజ్‌డ్'కి, వృద్ధుల-అనాథల శరణాలయాలకు వెళ్ళి మన శాయశక్తులా సహకారాన్ని అందిద్దాం. వారిల్లో మన తల్లితండ్రులను చూసుకుంటూ, సేవిద్దాం- సరేనా" అంది రాజేశ్వరి. ప్రేమలేమితో బాధపడే అభాగ్యులపట్ల 'ప్రేమనందించడం' కన్నా మించిందేం ఉంది. ఆ ఆలోచన ఎంతో నచ్చింది -మనసుకెంతో సాంత్వన కల్గించింది. మానవత్వపు పరిమళాన్ని గుభాళింపజేయాలని మనస్ఫూర్తిగా నిర్ణయించుకొన్నాడు.

తేటపడిన మొహంతో- "ముందు మనం మన పిల్లల దగ్గరకు వెళ్ళి- క్షమాపణ అడుగుతాను. ఆ తర్వాత నుండి ఇక నువ్వు చెప్పినట్లు చేస్తాను" అన్నాడు మురళీధరం. రాజేశ్వరి మనసునిండా ఆనందం అలుముకుంది.

★

## ఇసుకే ఆహారం!



రకరకాల ఆహార పదార్థాల గురించి విన్నాంగానీ కేవలం ఇసుకను ఆహారంగా తినడం అనేది చాలా వింతయిన విషయం. జాయ్‌నగర్ నివాసి అయిన హజారాఅమ్మ అనే 58 సంవత్సరాల వృద్ధురాలు నా అనేవారు లేక ఓ గోడప్రక్కనే నివాసముంటూ కేవలం ఇసుకతోనే జీవించగలుగుతున్నది. ఇసుక తినని రోజు కడుపు నొప్పి వస్తుందట. అందుకే రోజుకి ఒక కేజీ ఇసుక తప్పనిసరిగా తింటుంది.

## వింత చట్టం

ఒకోసారి ఒకోదేశంలో ఆ ప్రభుత్వాలు చేసే చట్టాలు వింతగా వుంటాయి. శాన్‌ఫ్రాన్సిస్కోలో ఒక వింత చట్టం అమలులో వుంది. అదేమిటంటే ఈ నగరంలో రాత్రి 8 గంటల నుండి ఉదయం 8 గంటలలోపు ఎవరూ తమ ఇంటిని కానీ, పరిసర ప్రాంతాలను కానీ ఎట్టి పరిస్థితులలోనూ వూడ్చకూడదు. దీన్ని అతిక్రమించిన వారు చట్టరీత్యా శిక్షకు గురవుతారు.

## నిరక్షర కవి

ఎంత చదివినా, ఎన్ని డిగ్రీలు చేపట్టినా కొందరికి కవిత్వం మింగుడు పడనట్లు డంకన్ మెక్ ఇన్ టైర్ అనే వ్యక్తి స్కాటిష్ రాండ్స్‌లో ప్రాముఖ్యం పొందిన కవి. 18వ శతాబ్దంలో జీవించిన ఈ కవిగారు నేటికీ ఆ దేశ ప్రజల్లో గుర్తుండిపోయాడంటే ఆయన కవిత్వానికున్న గొప్పతనాన్ని గుర్తించవచ్చు. ఇంతకూ అసలు విషయం ఏమిటంటే ఈ కవిగారికి చదవడంకానీ, వ్రాయడం కానీ రాదు. ఆశువుగా చెబుతున్న కవితలను అతని అనుయాయులు గ్రంథస్తం చేయటం జరిగింది.

- పి.వి.రమణకుమార్

